


# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 15 డిసెంబర్ 2025 పేజీలు 8


# పేదల ఆరోగ్య భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**పాలమూరు సూర్య న్యూస్:** ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల ఆరోగ్యం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్ నగరానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేసిన అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పేద కుటుంబాలకు ఆర్థిక భారంగా మారకూడదనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందిస్తోందని తెలిపారు.విద్య మరియు వైద్యం ఈ రెండు నాణ్యమైనవి ప్రజలందరికీ అందాలనే దృఢ సంకల్పంతో గౌరవ



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. గత పాలనలో నిర్లక్ష్యం పాలైన ప్రజా సంక్షేమాన్ని తిరిగి పునరుద్ధరించి, ప్రతి పేదవాడికి భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యం, విద్య, ఉపాధి రంగాల్లో మరిన్ని సంస్కరణలు తీసుకువచ్చి మహబూబ్ నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు జాజిమొగ్గ నర్సింహులు, షేక్ ఉమర్, నాయకులు దేవేందర్ నాయక్, శేఖర్, అశ్వాక్ పాల్గొన్నారు.

# మూడో విడత పోలింగ్ జరిగే మండలాల్లో ప్రచార కార్యక్రమాలు నిషేధం...

## - జిల్లా ఎన్నికల అధికారి సిక్తా పట్నాయక్...



**మక్తల్ సూర్య న్యూస్ :** జిల్లాలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే మక్తల్, మాగనూరు, కృష్ణా, నర్వ, ఊట్కూరు మండలాల పరిధిలో ఈ నెల 15 సాయంత్రం 5 గంటల వరకే ఎన్నికల ప్రచారం ముగించాలని, ఆ రోజు సాయంత్రం 5 గంటల తర్వాత నుంచి ప్రచార కార్యక్రమాలు నిషేధం అని జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్పష్టం చేశారు. మూడో విడత పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరిస్తూ జిల్లాలో ఈ నెల 17న ఆయా మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనుందని ఆమె తెలిపారు. ఈ నెల 15 న సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని, ఎన్నికలు ముగిసేంత వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని ఆమె తెలిపారు. 44 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో పై మండలాలలో ఎవరు కూడా బహిరంగ ఎన్నికల ప్రచారం చేయరాదని అన్నారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, ఎం.సి.సి బృందాలు, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. కాగా ఈ నెల 15 న సోమవారం సాయంత్రం 5.00 గంటల నుండి ఎన్నికలు ముగిసే వరకు పై మండలాల్లో మద్యం షాపులను, కల్లు దుకాణాలను మూసివేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# రేణుక భరత్‌ను గెలిపిస్తే ఊట్కూర్ అభివృద్ధికి కేంద్ర నిధులు: డీకే అరుణ

## - సర్పంచ్‌గా బీజేపీ బలపరిచిన అభ్యర్థి విజయంతో గ్రామాభివృద్ధి వేగవంతం - ఎంపీ డీకే అరుణ



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మొగతిమ్మకోళ్ల రేణుక భరత్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ప్రజలను కోరారు. రేణుక భరత్ విజయం కేంద్ర ప్రభుత్వ పథకాలను నేరుగా గ్రామానికి తీసుకురావడానికి మార్గం సుగమం చేస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఆదివారం సాయంత్రం ఊట్కూర్ మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ప్రాంగణంలో బీజేపీ నిర్వహించిన కార్నర్ మీటింగ్‌కు డీకే అరుణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ ఫుట్‌బాల్ గుర్తుతో పోటీ చేస్తున్న రేణుక భరత్‌ను సర్పంచ్‌గా గెలిపిస్తే, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న స్వచ్ఛ భారత్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్ వంటి అనేక పథకాలను గ్రామస్థాయికి సమర్థవంతంగా తీసుకువచ్చే అవకాశం ఉంటుంది. గ్రామ అభివృద్ధికై కేంద్రం నుంచి నేరుగా నిధులు తీసుకురావడానికి నేను పూర్తిగా సహకరిస్తాను అని డీకే అరుణ హామీ ఇచ్చారు. తాగునీరు, సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి బీజేపీ పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని ఆమె పునరుద్ఘాటించారు. ఊట్కూర్ ను ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించడంలో పూర్తిగా విఫలమైందని ఎంపీ డీకే అరుణ ఈ సందర్భంగా విమర్శించారు. కేంద్రం నుంచి వస్తున్న నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తోందని, దీనివల్ల గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆరోపించారు. గ్రామ అభివృద్ధిలో



సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యుల సమన్వయం అత్యంత కీలకమని, అందుకే బీజేపీ మద్దతు ఉన్న అభ్యర్థులను గెలిపిస్తేనే ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె ప్రజలను కోరారు. కేవలం గ్రామ అభివృద్ధే లక్ష్యంగా, నిజాయితీతో పనిచేసే నాయకత్వాన్ని ప్రజలు ఈ ఎన్నికల్లో ఆదరించాలని డీకే అరుణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్నర్ మీటింగ్‌లో సర్పంచ్ అభ్యర్థి మొగతిమ్మకోళ్ల రేణుక భరత్, బీజేపీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగతిమ్మకోళ్ల భాస్కర్, కొండయ్యతో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రెండవ విడత ఓట్ల లెక్కింపును పర్యవేక్షించిన

## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**చిన్న చింతకుంట.సూర్య న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లాలో గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదివారం చిన్న చింత కుంట మండలం లో పర్యవేక్షించారు. బండర్‌పల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన లెక్కింపు కేంద్రాన్ని ఆమె సందర్శించి కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారరు. ఈ సందర్భంగా లెక్కింపు ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ననుసరించి వీడియోగ్రఫీతో పారదర్శకంగా ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆమె సూచించారు.




## మీ అమూల్యమైన ఓటు ఫుట్ బాల్ గుర్తుకు వేసి ఆశీర్వదించండి... సర్పంచ్ అభ్యర్థి విస్లావత్ భాస్కర్ నాయక్ ...



**బాలానగర్ సూర్య :** మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తు పై వేసి నన్ను ఆశీర్వదించండి అప్పాజీపల్లి గ్రామాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తానని సర్పంచ్ అభ్యర్థి విస్లావత్ భాస్కర్ నాయక్ కోరారు. ఆదివారం సక్రి తండా, అప్పాజీపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ నాయక్ మాట్లాడుతూ నాకు ఒక అవకాశం ఇచ్చి ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ పెద్దల సహకారంతో అప్పాజీపల్లి గ్రామంలో సిసి రోడ్ల ఏర్పాటు వీధి దీపాల ఏర్పాటు, అండర్ డ్రైనేజీ, దేవాలయాల అభివృద్ధి, అంగన్వాడి, పాఠశాలల బలోపేతంతో పాటు అప్పాజీపల్లి నుండి సక్రీ తండ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని సక్రి తండలో హనుమాన్ దేవాలయ నిర్మాణానికి కృషి చేస్తానని మహిళలకు డెలివరీ కిట్లు ఆడపిల్ల భరోసా అందిస్తానని గ్రామంలో ఇతర మౌలిక వసతులు కల్పించి మరింత అభివృద్ధికి కృషి చేస్తానని కావున ఓటర్ దేవుళ్లు ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భాస్కర్ నాయక్ ఓటర్లను కోరారు.

## ఆరేపల్లి గ్రామ సర్పంచ్ గా రామచంద్రయ్య గెలుపు



**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండలం ఆరేపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఆదివారం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రామచంద్రయ్య సమీప ప్రత్యర్థి భరత్ పై 1,180 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. గెలుపు కృషిచేసిన గ్రామస్తులకు రామచంద్ర అభినందనలు తెలిపారు. గ్రామంలో రోడ్లు డ్రైనేజీలు , నీటి సమస్యను పరిష్కరిస్తానని మంత్రి దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని, ఏటి రోడ్డు కోటి యాభై ఐదు లక్షల రూపాయలతో నిర్మాణం,చేర్ల వెనుక లైనింగ్ కూడా చేస్తానని తెలిపారు.

## మోట్లంపల్లి గ్రామ సర్పంచ్ గా పూర్ణిమ భాయ్ దశరథ్



**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండలం మోట్లంపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పూర్ణిమ బాయ్ దశరథ్ గారు బిఆర్ఎస్ అభ్యర్థి పై 805 మెజార్టీతో ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా విజయం సాధించడానికి కృషి చేసిన గ్రామ ప్రజలకు అభినందనలు తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాధర్ ,మణి వర్ధన్ రెడ్డి ,రవికాంత్ ,బాలకృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతన సర్పంచ్ కు అభినందనలు తెలిపారు.

## తూంపల్లి సర్పంచ్ గా భావన దామోదర్ రెడ్డి



**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండలం తూంపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో సర్పంచ్ గా భావన దామోదర్ రెడ్డి సమీప ప్రత్యర్థి పై 42 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తుంపల్లి గ్రామపంచాయతీకి రెండు గ్రామపంచాయతీలు వీరరాఘవపురం, తూంపల్లి రెండు గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి చేరే విధంగా కృషి చేస్తామని, ఈ విజయం సాధించిన గ్రామాల ప్రజలకు అభినందనలు తెలిపారు.

## గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా- ప్రజా శ్రేయస్సు కోసం శ్రమిస్తా

### - అంబటిపల్లి సర్పంచ్ బిఆర్ఎస్ అభ్యర్థి జంబుల శ్రీవాణి హన్మంత్ రెడ్డి



**లింగాల, సూర్య న్యూస్:** తనను అవకాశం కల్పించి ఆశీర్వదిస్తే అంబటిపల్లి సమగ్రాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ ప్రజా శ్రేయస్సు కోసం శ్రమిస్తానని బిఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ సతీమణి జంబుల శ్రీవాణి అన్నారు.ఆదివారం బిఆర్ఎస్ బలపర్చిన వార్డు సభ్యులతో కలిసి తమను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి తాను ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే రాజకీయంలోకి వచ్చానని, ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. తమ కుటుంబం సేవా దృక్పథంతో గ్రామంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను సొంత నిధులతో చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యంగా విద్యాభివృద్ధికి పాటుపడుతూ పేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూత అందిస్తున్నట్లు తెలిపారు. ఆపదలో ఉన్నవారికి తమ కుటుంబం అండగా నిలుస్తూ వస్తున్నదని అన్నారు. తన మామయ్య మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, ప్రస్తుత డైరెక్టర్ జంబుల వెంకట్ రెడ్డి అదే విధంగా అయన కుమారుడు తన భర్త అయినా సింగిల్ విండో అధ్యక్షులు హన్మంత్ రెడ్డి అనునిత్యం ప్రజల మధ్యనే ఉంటూ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారని వారి స్ఫూర్తి తోనే తాను రాజకీయాలలోకి వచ్చాను అన్నారు.గ్రామంలో నెలకొన్న సమస్యలపై సంపూర్ణమైన అవగాహన ఉందని అందరి సహకారంతో వాటిని పరిష్కరిస్తాను అన్నారు. తనను ప్రజలు ఆదరించి గ్రామ సర్పంచ్ గెలిపిస్తే గ్రామాభివృద్ధికి నిస్వార్థంగా చేస్తానని అన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాలను కల్పించడమె తన ధ్యేయమన్నారు. తాను మాటల మనిషిని కానని, చేతల ద్వారా గ్రామాభివృద్ధికి పాటుపడుతానని అన్నారు. గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను నివారిస్తానని, గ్రామంలో మురుగునీటి కాలువ పనులు, సిసి రోడ్లు తదితర మౌలిక సదుపాయాలను కల్పిస్తానని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానికి నని, తనపై నమ్మకం ఉంచి సర్పంచ్ గా ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఎన్నుకోవాలని కోరారు.

## ఒకసారి అవకాశం ఇవ్వండి..మీ సేవకురాలిగా పని చేస్తా...!

- నామ్య నాయక్ తండా గ్రామ పంచాయతీని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతా...
- సర్పంచ్ అభ్యర్థి సభావట్ శాంతి రాజేందర్ నాయక్ ...



**బాలానగర్ సూర్య :** మీ ప్రేమ అభిమానాలతో ఆదరించి లేడీస్ పర్సు గుర్తుపై ఓటేసి సర్పంచ్ గా గెలిపిస్తే మీ సేవకురాలిగా పని చేస్తానని నామ్య నాయక్ తండ గ్రామ సర్పంచ్ అభ్యర్థి సభావట్ శాంతి రాజేందర్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నామ్య నాయక్ తండాలో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సభావత్ శాంతి రాజేందర్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ఆదర్శంగా నిలుపుతానని ప్రతి ఒక్కరూ లేడీస్ పర్సు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఒకసారి సర్పంచ్‌గా అవకాశం ఇస్తే ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని అభివృద్ధి చేసి చూపుతానని తెలిపారు. గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి కృషి చేస్తానని గ్రామంలో నీటి కొరత లేకుండా చూస్తానని గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం వీది దీపాల ఏర్పాటు అండర్ డ్రైనేజీ రోడ్ల ఏర్పాటు, దేవాలయాల అభివృద్ధి, పాఠశాల, అంగన్వాడీల బలోపేతంతో పాటు గ్రామంలో ఇతర మౌలిక వసతులను కల్పించి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని కావున ఓటర్లందరూ మీ అమూల్యమైన ఓటు లేడీస్ పర్సు గుర్తుపై వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సభావత్ శాంతి రాజేందర్ ఓటర్లను కోరారు.

## మీ సేవకురాలిగా పని చేస్తా...!

- పెద్దయ్యపల్లి గ్రామ పంచాయతీని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతా...
- సర్పంచ్ అభ్యర్థి గాయత్రి లక్ష్మయ్య...



**బాలానగర్ సూర్య :** మీ ప్రేమ అభిమానాలతో ఆదరించి కత్తెర గుర్తుపై ఓటేసి సర్పంచ్ గా గెలిపిస్తే మీ సేవకురాలిగా పని చేస్తానని పెద్దయ్యపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గాయత్రి లక్ష్మయ్య తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం పెద్దయ్యపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రి లక్ష్మయ్య మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ఆదర్శంగా నిలుపుతానని ప్రతి ఒక్కరూ కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఒకసారి సర్పంచ్ గా అవకాశం ఇస్తే ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని అభివృద్ధి చేసి చూపుతానని తెలిపారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం వీది దీపాల ఏర్పాటు అండర్ డ్రైనేజీ, రోడ్ల ఏర్పాటు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కృషి చేస్తానని వెళ్లడానికి దారి లేని పోచమ్మ మరియు ఈదమ్మ అమ్మవారి గుడికి దారిని ఏర్పాటు చేస్తానని పెద్దయ్యపల్లి శేరిగూడ గ్రామంలో ఉచిత అంబులెన్స్ వసతి కల్పిస్తానని శేరిగూడ గ్రామంలో ఇండ్ల మధ్యలో నిల్వ ఉన్న డ్రైనేజ్ వాటర్ ని నేరుగా వాగులో కలిసే విధంగా కృషి చేస్తానని సేరిగూడ గ్రామంలో గల చిన్న హనుమాన్ టెంపుల్ ని తొలగించి నూతన హనుమాన్ టెంపుల్ నిర్మాణానికి కృషి చేస్తానని గ్రామస్తులకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఫ్రీ హెల్త్ చెకప్ చేయిస్తానని వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేస్తానని ప్రతి ఇంటికి శుద్ధమైన తాగునీరు అందిస్తానని, త్రాగునీటి కోసం గ్రామంలో ఫిల్టర్ వాటర్ ఏర్పాటు, పరిశ్రమలో యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి, దేవాలయాల అభివృద్ధి, క్రీడాకారులకు ప్రోత్సహించుట, వృద్ధులకు పెన్షన్, యువతకు రాజకీయంగా ఎదిగేందుకు ప్రోత్సహించుట, పాఠశాల, అంగన్వాడీల బలోపేతంతో పాటు గ్రామంలో ఇతర మౌలిక వసతులను కల్పించి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని కావున ఓటర్లందరూ మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గాయత్రి లక్ష్మయ్య ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి నరసింహులు, కే రాజు, ఎల్ విజయభాస్కర్ రెడ్డి, సురేష్ గ్రామ పెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలు మారాలంటే మార్గం ఒక్కటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి...

- సర్పంచ్ అభ్యర్థి జుట్టు అలివేలు...



**బాలానగర్ సూర్య :** సేరిగూడ గ్రామములో ఎన్నికల ప్రచారం వాడివేడిగా కొనసాగుతుంది. ఆదివారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జుట్టు అలివేలు , ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగ జుట్టు అలివేలు అలివేలు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, గ్రామాల్లో ఓటు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకే ఉందని అన్నారు. అందుకే ఉంగరం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే పెద్దయ్యపల్లి, శేరిగూడ గ్రామాలలో సిసి రోడ్ల ఏర్పాటు అండర్ డ్రైనేజీ వీధిదీపాల ఏర్పాటు మరియు గ్రామానికి అవసరమైన ఇతర మౌలిక సదుపాయాలను కల్పించి అభివృద్ధి చేస్తానని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా మన ప్రభుత్వం చేసిన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రచార అస్త్రాలుగా ఉపయోగించుకొని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరిస్తామని ప్రజలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై నమ్మకం కలిగిందన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు, మహిళలకు ఉచిత బస్సు, 500లకే గ్యాస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రెండు లక్షల రుణ మాఫీ, వరికి రూ.500 బోనస్, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి పథకాలు చెప్పి ప్రజలను ఓట్లు అడుగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇప్పనూరి శంకర్, రఫీక్, నవీన్ రెడ్డి, రాజిరెడ్డి, రాఘవేందర్, శేఖర్ రెడ్డి, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి సర్పంచ్ గా శిరీష ఘన విజయం



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ గా సరిత తిరుపతయ్య బలపరిచిన అభ్యర్థి శిరీష, రాజశేఖర్ రెడ్డి ఘన స్వాగతం సాధించారు. ఆదివారం విడుదలైన రెండవ ఫలితాల్లో ప్రత్యర్థి పద్మమ్మపై 237 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. వారికి మద్దతు తెలిపిన గ్రామస్తులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గా మమ్ములను గెలిపించినందుకు మీకు రుణపడి ఉంటామని, గ్రామంలో ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి పరిష్కరిస్తారని తెలిపారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

### చెన్నంపల్లి గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ అభ్యర్థి నేనావత్ లలిత



**లింగాల, సూర్య న్యూస్:** ఒక్కసారి సర్పంచ్ అవకాశం ఇవ్వండి చెన్నం పల్లి గ్రామపంచాయతీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇస్తూ చెన్నం పల్లి గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ అభ్యర్థి నేనావత్ లలిత ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అందరి సహకారంతో సామాజిక దృక్పతంతో పనిచేస్తూ చెన్నంపల్లి గ్రామపంచాయతీలోని అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన రీతిలో అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.గ్రామంలో మౌలిక వసతులను కల్పిస్తానని అన్నారు. ప్రజలందరి సహకారాన్ని తీసుకొని బిఆర్ఎస్ బలపర్చిన తనతో పాటు వార్డు సభ్యులకు గెలిపిస్తే చెన్నం పల్లి గ్రామపంచాయతీని అభివృద్ధిలో ముందంజలో ఉంచుతానని అన్నారు. ప్రజలు తనకు అవకాశం కల్పించి కత్తెర గుర్తుకు ఓటు వేసి ఆదారించాలని, అదేవిధంగా బిఆర్ఎస్ బలపర్చిన వార్డు సభ్యులను కూడా గెలిపించాలని అభ్యర్థించారు.

## గ్రామ అభివృద్ధికి పాటు పడతాను

### చెన్నంపల్లి సర్పంచ్ కాంగ్రెస్ బలపర్చన జాట్రావత్ తులసి



**లింగాల, సూర్య న్యూస్:** పంచాయతీ ఎన్నికల్లో భాగంగా చెన్నం పల్లి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జాట్రావత్ తులసి అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేస్తానని ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్థానని, సర్పంచ్ గా ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహాయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను అన్నారు. గ్రామంలో అంతర్గత రహదారులను సిసిలుగా మార్చడంతో పాటు డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు మౌలిక సదుపాయాలు కల్పిస్తానని అన్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే ఎన్నో ఏళ్లుగా సమస్యలతో ఉన్న గ్రామాన్ని ప్రజల సహకారంతో అంచలంచలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. అదేవిదంగా కాంగ్రెస్ బలపరిచిన వార్డు సభ్యులను గెలిపించాలని అభ్యర్థించారు.

## సర్పంచ్, వార్డు మెంబర్లులకు ఘనంగా సన్మానం



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని మేకల సోంపల్లి గ్రామంలో ఆదివారం రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బలపరిచిన అభ్యర్థి జయరాములు 236 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. దీంతో గ్రామస్తులు సంబరాలు నిర్వహించుకున్నారు. అనంతరం నూతన ఎన్నికైన సర్పంచ్ జయరాములు, పాటు వార్డు సభ్యులను మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, గ్రామ పెద్దల సమక్షంలో పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## పెద్దొడ్డి సర్పంచ్ గా రామకృష్ణ ఘనవిజయం



మల్దకల్ సూర్య న్యూస్: మండల పరిధిలోని పెద్దొడ్డి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సరిత బలపరిచిన అభ్యర్థి రామకృష్ణ విజయం సాధించారు. ప్రత్యర్థి కోరంబై రాముడుపై అయినా 135 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి రామకృష్ణ ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో నిత్యం ప్రజలతో కలిసి పని చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# అందరికి ఆమోదయోగ్యమైన పాలన అందిస్తా

### - శాయిన్ పేట సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి మంజుల సుభాష్ రెడ్డి





**లింగాల, సూర్య న్యూస్:** ప్రజలు సర్పంచ్ గా అవకాశం ఇస్తే అందరికీ ఆమోదకరమైన పాలనను అందిస్తానని, ఒక్క సారి సర్పంచ్ గా అవకాశం ఇవ్వాలని కోరుతూ శాయిన్ పేట స్వతంత్ర అభ్యర్థి జంగిడి మంజుల సుభాష్ రెడ్డి ఆదివారం గ్రామంలో ఇంటింటి ప్రచారన్ని నిర్వహించి ఉంగరం గుర్తు కు ఓటు వేయాలని వేడుకున్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి తన లక్ష్యం అని అన్నారు. విద్యాభివృద్ధికి మొదటి ప్రాధాన్యతనిస్తూ నిరుపేద పిల్లల ఉన్నత విద్యకు చేయూత అందిస్తానని అన్నారు. గ్రామంలో ప్రధానంగా పారిశుద్ధ్యం,వీధి దీపాలు, తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి తోడ్పాటు అందిస్తానని అన్నారు. మురుగునీరు రోడ్లపై పారకుండా అండర్ డ్రైనేజీ ని ఏర్పాటు చేస్తానని, అంతర్గత రోడ్లను సీసీలుగా మార్చుతానని పేర్కొన్నారు. గ్రామ ప్రధాన కూడళ్లలో ఐమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.గ్రామ ప్రజలు అవకాశం ఇచ్చి గెలిపిస్తే అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. ప్రజా సమస్యలను విస్మరించకుండా ప్రణాళిక బద్దంగా పనిచేస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్థానని అన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. సర్పంచ్ గా తనను గెలిపించడంతో పాటు తన ప్యానల్ వార్డు సభ్యులను గెలిపించాలని కోరారు. సర్పంచ్ గా తనకు కేటాయించి న ఉంగరం గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా అవకాశం ఇస్తే నిజాయితీతో నిస్వార్థంగా పనిచేసి గ్రామ పురోభివృద్ధికి పాటు పడతానని అభ్యర్థించారు.

## ఆశీర్వాదించండి అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా

### - దారారం గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి దస్తగిరి



**లింగాల, సూర్య న్యూస్ :** పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ధారారం గ్రామంలో యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ ఆధ్వర్యంలో ధారారం గ్రామ కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దస్తగిరి ఆదివారం ఇంటింటి ప్రచారన్ని ముమ్మరం చేశారు.అందరిని పలకరిస్తూ తనను ఆశీర్వదిస్తే ధారారం గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపి ఆదర్శ గ్రామంగా చేస్తానని అన్నారు. అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చూపుతూ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రభుత్వ పథకాల ఫలాలు ప్రతి ఇంటికి చేర్చి లబ్ధి చేకూరేలా శక్తివంచన లేకుండా అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. గ్రామంలో వీధిలైట్లు, మురికి కాల్వలు,అంతర్గత రహదారులు, తాగునీరు తదితర సమస్యలను పరిష్కరించి మౌలిక వసతుల కల్పనతో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం యువకుడైనా తనకు ఒక్కసారి అవకాశం కల్పిస్తూ ఆదరించి ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వార్డు సభ్యులను కూడా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా

### - వల్లభాపూర్ సర్పంచ్ అభ్యర్థి సుమతి మహిపాల్ రెడ్డి



**లింగాల, సూర్య న్యూస్:** తనను వల్లభాపూర్ గ్రామ సర్పంచ్ ఎన్నుకుంటే ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి సుమతి మహిపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం వల్లభా పూర్ గ్రామంలో తన భర్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తన భర్త మహిపాల్ రెడ్డి సుధీర్ఘ కాలం పాటు రాజకీయాలలో కొనసాగుతు సేవాదృక్పతంతో ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తూ వల్లభాపూర్, మానాజీ పేట గ్రామాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని, తన భర్త మహిపాల్ రెడ్డి స్ఫూర్తి తో ప్రజా సేవా చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. విద్యావంతురాలైన తాను గ్రామంలో నెలకొన్న సమస్యలపై సంపూర్ణమైన అవగాహన ఉందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తానని అన్నారు.సర్పంచ్ గా సేవలు చేసే అవకాశం కల్పించాలని ఓటర్లను కోరారు. వల్లభాపూర్, మానాజీపేట గ్రామాలలో మరుగుదొడ్లు,రోడ్లు, కాలువలు, విద్యుత్ దీపాలు, పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించడానికే కృషి చేస్తామని ఆమె తెలిపారు. ఇండ్లులేని వారికి ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, ఇంటి స్థలాలు ప్రభుత్వ పరంగా అర్హులైన వారికి అందించేందుకు కృషిచేస్తానని ఆమె తెలిపారు.చిత్తశుద్ధితో రాజకీయాల్లోకి వచ్చానని కత్తెర గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అదేవిధంగా కాంగ్రెస్ మద్దత్తు ఇస్తున్న తన ప్యానల్ వార్డు సభ్యులను కూడా ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## నిజాయితీగా నిస్వార్థంతో గ్రామ పురోభివృద్ధికి పనిచేస్తా

### - రాయవరం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి మాజీ సర్పంచ్ మల్లయ్య



**లింగాల, సూర్య న్యూస్:** ప్రజలు సర్పంచ్ గా అవకాశం ఇస్తే అందరికీ ఆమోదకరమైన పాలనను అందిస్తూ నిజాయితీగా నిస్వార్థంతో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో గ్రామ పురోభివృద్ధికి పాటుపడుతనని రాయవరం కాంగ్రెస్ ప్రతిపాధించిన సర్పంచ్ అభ్యర్థి మాజీ సర్పంచ్ మల్లయ్య పేర్కొంటూ ఆదివారం రాయవరం, పాత రాయవరం గ్రామాలలో ఇంటింటి ప్రచారన్ని సాగించారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన సాగుతున్నందున సర్పంచ్ గా కాంగ్రెస్ బలపర్చిన తనను గ్రామ ప్రజలు అవకాశం ఇచ్చి గెలిపిస్తే ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ద్వారా అధిక నిధులు గ్రామానికి మంజూరు చేయించి అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. గతంలో రాయవరం గ్రామ సర్పంచ్ గా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచానని గుర్తు చేశారు. సర్పంచ్ గా లేకున్నా ప్రజల మధ్యన ఉంటూ నిరంతరం ప్రజా సమస్యలపై శ్రామిస్తూ ఉన్నానని అన్నారు. ప్రజా సమస్యలను విస్మరించకుండా తన రాజకీయ పరిపాలన అనుభవంతో ప్రణాళిక బద్దంగా పనిచేస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో గ్రామంలో మౌలిక సదుపాయల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ బలపర్చిన వార్డు సభ్యులతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ గా తనకు కేటాయించిన రిమోట్ గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా అవకాశం ఇచ్చి అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు.

## ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా - పద్మన్న పల్లి సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి చిత్రసెనారెడ్డి



**లింగాల, సూర్య న్యూస్:** మండల పరిధిలోని పద్మన్న పల్లి గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి చిత్రసేనారెడ్డి పద్మన్న పల్లిలో ఇంటింటికి వెళ్లి తనను ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ సర్పంచ్ గా అభివృద్ధి చేసి చూపిస్తానని చెపుతూ తన కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని అదేవిదంగా తన ప్యానల్ వార్డు సభ్యులను కూడా గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారన్ని సాగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వల్ల అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చుతున్నదని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని చూసి ఆదరించాలని కోరారు. ప్రజల సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తానని అంతర్గత రహదారులు మౌలిక వసతుల కల్పనకు చర్య తీసుకుంటానని అన్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో ప్రభుత్వం మంజూరు చేసే నిధులతో పద్మన్న పల్లి గ్రామ ప్రజలకు ఉపయోగపడే పనులను చేపడతానని అన్నారు. వర్షాకాలం వస్తే ప్రధాన రహదారులపైన రాకపోకలు ఆగిపోకుండా ఎమ్మెల్యే సహకారంతో నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని అన్నారు. అదే విదంగా తనతో పాటు కాంగ్రెస్ బలపర్చిన వార్డు సభ్యులను గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని అన్నారు.

## నూతనంగా గెలుపొందిన గ్రామసర్పంచ్ అభ్యర్థులు

**చిన్నచింతకుంట సూర్య న్యూస్:** మండలంలోని 18 గ్రామ పంచాయితీలకు జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులువీరే అమ్మాపూర్-రంజిత్ కుమార్. అల్లిపూర్ శారద లక్ష్మారెడ్డి. బండార్ పల్లి బత్తుల సుజాత వెంకటేష్ చిన్న వడ్డేమాన్. వట్టెం స్వప్న శివకుమార్. చిన్న చింతకుంట. మానస దశరథ్ .దమగ్నాపూర్ ఈ పావని కృష్ణయ్య శెట్టి ఎదులాపూర్. అక్కల ఆంజనేయులు గౌడ్. గోప్య నాయక్ తండ. రాములు నాయక్ కురుమూర్తి. కొత్త కురుమన్న లాల్ కోట. జె గోపాల్ మద్దూర్. జి దామోదర్ యాదవ్. నెల్లికొండి సుకన్య యాదయ్య. పల్లమర్రి. లక్ష్మీ. పర్దీప్ తెలుగు శివకుమార్ సీతారాంపేట. హుస్సేన్ బి పెద్ద వడ్డెమాన్ ఏ ఈశ్వర్ సింగ్. ఉంద్యాల కోట్ల అంజనేయులు. గూడూరు గ్రామంలో ఇద్దరు అభ్యర్థులకు 280 సమానం ఓట్లు రావడంతో అధికారులు రీకౌంటింగ్ చేసిన కూడా ఫలితము రాలేదు టాస్ ద్వారా ఫలితము ప్రకటిస్తామని అనడంతో అభ్యర్థులు ఒప్పుకోలేదు దానితో ఫలితము ప్రకటించలేదు.

## ఆదరిస్తే అభివృద్ధిలో నడిపిస్తా

### మగ్దుంపూర్ సర్పంచ్ అభ్యర్థి పెరుమాండ్ల పార్వతమ్మ



**లింగాల, సూర్య న్యూస్:** గ్రామ ప్రజలు ఆదరించి గెలిపిస్తే మగ్దుంపూర్ గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆ గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి పెరుమాండ్ల పార్వతమ్మ పుల్లయ్య స్పష్టం చేశారు.ఆదివారం కాంగ్రెస్ బలపర్చిన తనను అదేవిధంగా వార్డు సభ్యులను గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించి ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని అన్నారు.కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించి సర్పంచ్ గా అవకాశం ఇస్తే ప్రజలకు సేవ చేస్తానని అన్నారు. అదేవిదంగా తన ప్యానల్ వార్డు సభ్యులను గెలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు మెంబర్ కొరిమీ సుల్తాన్ గౌడ్ 2 వ వార్డు మెంబర్ రుక్మిణి 3 వ వార్డు మెంబర్ నిరంజనమ్మ 4 వార్డు మెంబర్ మహేష్ 5 వార్డు మెంబర్ రవి 6 వార్డు మెంబర్ సరిత 7వార్డు మెంబర్ శాంత 8 వార్డు మెంబర్ భాష, ఈశ్వర్, శివ, జానీ, అంజి, గ్రామ పెద్దలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించండి గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

### రాంపూర్ సర్పంచ్ అభ్యర్థి సత్యబారాయణ



**లింగాల, సూర్య న్యూస్:** తనను ప్రజలు ఆదరించి గ్రామ సర్పంచ్ గెలిపిస్తే గ్రామాభివృద్ధికి నిజాయితీగా నిస్వార్థంగా పని చేస్తానని రాంపూర్ గ్రామ కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి సత్యనారాయణ అన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాలను కల్పించడం తన ధ్యేయమన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానికినని, తనపై నమ్మకం ఉంచి సర్పంచ్ గా కత్తెర గుర్తుపై ఓటు వేసి సర్పంచ్ గా ఎన్నుకోవాలని కోరారు. తాను మాటల మనిషిని కానని, చేతల ద్వారా గ్రామాభివృద్ధికి పాటుపడుతానని అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిస్కారిస్తానని అన్నారు. గ్రామంలో మురుగునీటి కాలువ పనులు, సిసి రోడ్లు తదితర మౌలిక సదుపాయాలను కల్పిస్తానని కాబట్టి తనతో పాటు తన ప్యానల్ వార్డు సభ్యులను గెలిపించాలని కోరారు.

## గ్రామానికి సేవ చేసే అవకాశం కల్పించండి

### బాకారం సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి తైలి విష్ణు



**లింగాల, సూర్య న్యూస్:** గ్రామానికి సేవలు చేసే అవకాశం కల్పించాలని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాకారం గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తైలి విష్ణు ఓటర్లను కోరారు.ఆదివారం బాకారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి, జిల్లాలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు. గ్రామంలో మరుగుదొడ్లు, రోడ్లు, కాలువలు, విద్యుత్ దీపాలు, పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించడానికే కృషిచేస్తామని తెలిపారు. ఇండ్లులేని వారికి ఇందిరమ్మ ఇండ్లు, పించన్లు, ఇంటి స్థలాలు ప్రభుత్వ పరంగా అర్హులైన వారికి అందించేందుకు కృషిచేస్తానని అన్నారు. ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసే తనకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. తనతో పాటు తన ప్యానల్ లోని వార్డు సభ్యులను కూడా గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు.

# లింగాల గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

## బీజేపీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి సరితా శంకర్ నాయక్



**లింగాల, సూర్య న్యూస్ :** ఆదరించి సర్పంచుగా గెలిపిస్తే లింగాల మేజర్ గ్రామ పంచాయతిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని బీజేపీ బలపర్చిన లింగాల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి మూడవత్ సరితా శంకర్ నాయక్ అన్నారు.ఆదివారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ తన ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఓటర్లను వేడుకుంటున్నారు. విద్యాభివృద్ధి కోసం మొదటి ప్రాధాన్యత నిస్తూ ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని ఆమె వేడుకుంటున్నారు. విజ్ఞాన భాండాగారమైన లైబ్రరీని ఆధునికరించి విద్యార్థులకు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు అవసరమయ్యే విధంగా పుస్తకాలను అందుబాటులో ఉంచుతానని తెలిపారు. ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల్లో సమస్యలను పరిష్కరించి, నిరుపేదలకు ఉన్నత విద్యకు చేయూతనందిస్తానని అన్నారు. గ్రామంలో ప్రధానంగా పారిశుధ్యం,వీధి దీపాలు, తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి తోడ్పాటు అందిస్తానని, ఫుట్బాల్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. మురుగునీరు రోడ్లపై పారకుండా అండర్ డ్రైనేజీ ని ఏర్పాటు చేస్తానని, అంతర్గత రోడ్లను సీసీలుగా మార్చుతానని పేర్కొన్నారు. గ్రామ ప్రధాన కూడళ్లలో ఐమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. గ్రామానికి ప్రతీ రైతుకుసాగునీరందించే విధంగా చర్యలు తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వంతో వచ్చే నిధులతో గ్రామాన్ని మోడల్ విలేజ్ తీర్చిదిద్ది అభివృద్ధికి తోడ్పాటునందిస్తానని ఓట్లను అభ్యర్థిస్తున్నారు. బీజేపీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి తరపున కుటుంబ సభ్యులు సైతం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ మహిళలను, యువతను ఆకర్షణీయంగా ఫుట్ బాల్ తీసుకుని ప్రజలకు చూపిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. తనను ఆదరిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ప్రజలను వేడుకుంటున్నారు.

# గ్రామాలలో జోరు అందుకున్న బిఆర్ఎస్ ప్రచారం

- బి.ఆర్.ఎస్ ఎక్కడుంది అన్నవాళ్లకు మొన్నటి ఫలితాలు చెంపపెట్టు.
- రెండేళ్లలో ప్రజాధనాన్ని దోచుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**పెబ్బేరు సూర్య న్యూస్ :** మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదివారం మూడవ విడత సర్పంచ్ ఎన్నికల సందర్భంగా యాపర్ల,గుమ్మడం, బూడిదపాడు, బునియాదిపురం .గ్రామాల బి.ఆర్.ఎస్ సర్పంచుల అభ్యర్థులు వెంకట్ రెడ్డి,నాగేష్,గూడెం.రవి,వియ విజయ్ గౌడ్ .తరపున విస్తృతంగా గ్రామాలలో పర్యటించారు. బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన అంటూ ప్రజా సంక్షేమం పక్కన పెట్టీ ప్రభుత్వ సొమ్ముతో జల్సాలు చేస్తున్న ముఖ్యమంత్రికి మొదటి విడత ఎన్నికలో బుద్ధి చెప్పిన తీరు మారలేదని ఒక్కపూట ఫుట్ బాల్ ఆడడానికి 5 కోట్లతో స్టేడియం,500 కోట్లతో లియోన్ మెస్సి నీ పిలిపించి ప్రజాధనం దుర్వినియోగం చేశారని దుయ్యబట్టారు.రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్కటంటే ఒక్క అభివృద్ధి చేయలేదనీ సంక్షేమ పథకాలకు కత్తెర వేశారని రైతు బంధు రెండు సార్లు ఎగ్గొట్టారు. యాసంగి రైతు బంధుకు దిక్కులేదని విమర్శించారు. అడగకముందే రైతులకు రైతు భరోసా రైతు రుణ మాఫీ రైతు బీమా ,24గంటల కరెంట్,సకాలములో యూరియా ఇచ్చి రైతులను రాజులను చేస్తే రేవంత్ రెడ్డి రైతులను రోడ్ల పాలు చేశారని అన్నారు. ఓట్లు దండుకోవడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను మహిళకు 2500,వృద్ధులకు 4000,వికలాంగులకు 6000, తులం బంగారం, కె.సి.ఆర్ కిట్టు,విద్యార్థినులకు స్కూటీలు, ధాన్యానికి బోనస్, గ్యాస్ సబ్సిడీ,నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు ఏమైనాయని నిలదీయాలని పిలుపునిచ్చారు. మీరు వేసే ప్రతి ఓటు కె.సి.ఆర్ గారికి అండగా నిలుస్తుందని అన్నారు. గ్రామాలను కె. సి.ఆర్,పరిశుభ్రత,పచ్చదనం,వైకుంఠదాముల కోసం నిధులు కేటాయించి ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్,కార్మికులను నియమించి గ్రామ పంచాయతీలను బలోపేతం చేస్తే కాంగ్రెస్ గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేశారు అని ఘాటుగా విమర్శించారు. కె.సి.ఆర్ సుపరిపాలన మళ్ళీ రావాలంటే బి.ఆర్.ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమములో మండల పార్టీ అధ్యక్షులు వనం.రాములు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా...

- ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి ఎమ్మెల్యే విజయుడు సహకారంతో...
- పోటీ అభ్యర్థి మండ్లీ సుధాకర్ రెడ్డి.



**సూర్య ఉండవల్లి న్యూస్ :** ఈనెల 17న జరిగే భీమవరం గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచుగా ఆశీర్వదించేతే. అభివృద్ధి చేసి చూపిస్తానని స్థానిక పోటీ అభ్యర్థి మంగ్లీ సుధాకర్ రెడ్డి అన్నారు. గతంలో ఎలాంటి పదవి లేకుండానే సాదాసీదా గాని గ్రామ అభివృద్ధి కి పనులు చేశానని అధికారాన్ని ఇస్తే ఇంకా అభివృద్ధి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి. స్థానిక ఎమ్మెల్యే విజయుడు సహకారంతో గ్రామంలోని సమస్యలను పరిష్కరించేందుకు మీ ఆశీర్వాదం అవసరమని వారు కోరారు. గ్రామంలోని సిసి రోడ్లు డ్రైనేజీ వంటి పనులు చేసినట్లు ఇంకా చేయాల్సిన పనులు పూర్తిస్థాయిలో పనిచేసే గ్రామాభివృద్ధి కోసం పాటుపడతానని వారు హామీ ఇచ్చారు. పేద విద్యార్థులకు విద్యాభివృద్ధి కోసం కృషి చేసినట్లు. భరోసాగా ఉంటానని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జరిగే ఎన్నికల్లో సర్పంచుగా గెలిపించి గ్రామ అభివృద్ధికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ఎల్లవేళలా ప్రజలకు సేవలు చేసేందుకు బ్యాటు గుర్తుకే అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామంలో స్మశాన వాటిక మురికి కాలువలు పింఛన్లు తదితర సమస్యలు అనేకంగా ఉన్నాయని వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. సర్పంచ్ గా మంగ్లీ సుధాకర్ రెడ్డిని గెలిపించి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆశిస్తున్నట్లు వారి పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో గ్రామ సర్వతోముఖాభివృద్ధికి కృషి

## - అప్పాయిపల్లి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి సుజాత రవీందర్ నాయక్



**లింగాల, సూర్య న్యూస్:** అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ సహకారంతో అప్పయిపల్లి గ్రామ సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని అప్పయిపల్లి కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి ఖాత్రావత్ సుజాత రవీందర్ నాయక్ అన్నారు. ఆదివారం అవకాశం ఇచ్చి తనను గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి సుజాత రవీందర్, తన ప్యానల్ వార్డు సభ్యులతో కలిసి అప్పాయిపల్లి లో ఇంటింటి ప్రచారం చేశారు. రాజకీయాలు తనకు కొత్త కాదని, పూర్తి అవగాహన ఉందని కాబట్టి ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను,కాంగ్రెస్ ప్రత్తిపాధించిన వార్డు సభ్యులను గెలిపించలని కోరుతూ ఆదివారం అప్పాయిపల్లి లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ గతంలో తన భర్త రవీందర్ నాయక్ అప్పాయిపల్లి గ్రామ సర్పంచ్ గా ప్రజా సేవకు అంకిత భావంతో పని చేస్తూ ఆపదలో ఉన్న వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తూ అందరికి కొండంత ధైర్యాన్నిస్తూ పిలిస్తే పలికే రవిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడని గుర్తు చేశారు. సర్పంచ్ గా గ్రామాభివృద్ధికి తొడ్పాటు అందించి ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నాడని అన్నారు. తన భర్త మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్ సర్పంచ్ గా లేకపోయినా సేవా దృక్పథంతో గ్రామ సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించేవాడని ఆయన స్ఫూర్తితో ప్రజాసేవ చేయాలనే ఆకాంక్షతో రాజకీయాల్లోకి వచ్చానని పేర్కొన్నారు. ప్రజలు తనను ఆశీర్వదించి ఆదరిస్తే సర్పంచుగా కాకుండా ప్రజాసేవకురాలుగా బాధ్యతాయుతంగా పనిచేస్తానని తెలిపారు. అన్నివేళల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ పేద ప్రజలకు అదుకుంటానని అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో అదిక నిధులు మంజూరు చేయించి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు పాటుపడతారని అన్నారు.

## ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి...

**జీడిగుట్ట తండా ను ఆదర్శ గ్రామ పంచాయతీగా మారుస్తా...**

**సర్పంచ్ అభ్యర్థి కేతావత్ మంగమ్మ కృష్ణా నాయక్...**



**బాలానగర్ సూర్య :** మీ ప్రేమ అభిమానాలతో ఆదరించి ఉంగరం గుర్తుపై ఓటేసి సర్పంచ్ గా గెలిపిస్తే మీ సేవకూరాలిగా పనీ చేస్తానని జీడిగుట్ట తండా సర్పంచ్ అభ్యర్థి కేతావత్ మంగమ్మ కృష్ణ నాయక్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం జీడిగుట్ట తండా పంచాంగుల గడ్డ కుషాయిగూడ తండాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంగమ్మ కృష్ణ నాయక్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ఆదర్శంగా నిలుపుతానని ప్రతి ఒక్కరూ ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఒకసారి సర్పంచ్ గా అవకాశం ఇస్తే ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని అభివృద్ధి చేసి చూపుతానని తెలిపారు. తండాలలో సీసీ రోడ్ల నిర్మాణం వీది దీపాల ఏర్పాటు అండర్ డ్రైనేజీ రోడ్ల ఏర్పాటు, దేవాలయాల అభివృద్ధి, పాఠశాల, అంగన్వాడీల బలోపేతంతో పాటు గ్రామంలో ఇతర మౌలిక వసతులను కల్పించి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని కావున ఓటర్లందరూ మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుపై వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మంగమ్మ కృష్ణ నాయక్ ఓటర్లను కోరారు.

## అవకాశం ఇస్తే గ్రామాభివృద్ధికి పాటుపడతా



**ఇటిక్యాల సూర్యా న్యూస్:** తనను సర్పంచ్ అభ్యర్థిగా కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే గ్రామాభివృద్ధికి పాటుపడతానని చాగాపురం సర్పంచ్ అభ్యర్థి బుస్కలి సావిత్రమ్మ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధికి పాటుపడతానని ఆమె తెలిపారు. కత్తెర గుర్తుకు ఓటు వేసే అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## అవకాశం ఇస్తే గ్రామాభివృద్ధికి పాటుపడతా



**ఇటిక్యాల సూర్యా న్యూస్:** తనను శనగపల్లి సర్పంచ్ అభ్యర్థిగా ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే గ్రామాభివృద్ధికి పాటుపడతానని సెనగ పల్లె సర్పంచ్ అభ్యర్థి చిట్టెమ్మ రామాంజనేయులు గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధికి పాటుపడతానని ఆమె తెలిపారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసే అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మీ సేవకురాలిగా పనిచేస్తా



**కృష్ణ సూర్య న్యూస్ :** మీ ప్రేమ అభిమానాలతో ఆశీర్వదించి ఆలంపల్లి గ్రామ సర్పంచ్‌గా గెలిపిస్తే సేవకురాలిగా పనిచేస్తానని బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కట్లా ఉమా తెలిపారు. ఆదివారం ఆలంపల్లి గ్రామ పంచాయతీలో వార్డు సభ్యులతో కలిసి జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీలకే పరిమితం అయ్యిందే తప్ప చేసింది లేదని, సర్పంచ్ గా ఒక్కసారి అవకాశం ఇస్తే గ్రామ స్థాయిలో సిసి రోడ్ల నిర్మాణం, వీధి దీపాలు, డ్రైనేజ్ వ్యవస్థ తో పాటు మౌలిక వసతులు కల్పించి అన్ని విధాల గ్రామ అభివృద్ధి చేస్తానని ఓటర్ల ను అభ్యర్థించారు. ఆనాడు కేసీఆర్ హయాంలో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. కాబట్టి ప్రజలందరూ ఆదరించి కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మోజారిటీతో గెలిపించాలన్ని, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ఆదర్శంగా నిలుపుతానన్నారు. గ్రామాల అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు.

# మణిగిల్ల సర్పంచ్ పీఠం బిఆర్ఎస్ కైవాసం.

**- రికౌంటింగ్ చేసిన 16 ఓట్ల స్వల్ప మెజారిటీతో సర్పంచ్ అభ్యర్థి శ్రీనివాస్ గౌడ్ విజయం.**



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా పెద్ద మందడి మండలం మణిగిల్ల గ్రామంలో సర్పంచ్ పీఠం బిఆర్ఎస్ కైవాసం చేసుకుంది. మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన శ్రీనివాస్ గౌడ్ తన ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి. శివ యాదవ్ పై 16ఓట్ల స్వల్ప మెజారిటీతో విజయం సాధించారు. ఉత్కంఠగా జరిగిన ఈ పోరులో శ్రీనివాస్ గౌడ్ విజయం సాధించిన మళ్ళీ రికౌటింగ్ చేసిన విజయం సాధించడంతో బిఆర్ ఎస్ కార్యకర్తలు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ



గ్రామంలో సంబరాలు చేసుకున్నారు. పెద్ద మందడి మండలంలోని మణిగిల్ల గ్రామంపైనే అందరి దృష్టి ఉండటం, బిఆర్ఎస్ అభ్యర్థి. శ్రీనివాస్ గౌడ్ స్వల్ప మెజార్టీతో గెలుపొందడం చర్చనీయంశంగా మారింది. ఈ విజయం దక్కడం వారి కృషికి నిదర్శనమని పలువురు గ్రామ ప్రజలు, మేధావులు చర్చించుకుంటున్నారు.

## బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఉమాను ఆశీర్వదించండి





**కృష్ణ సూర్య న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఆలంపల్లి గ్రామపంచాయతీలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కట్లా ఉమా కి మద్దతుగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆనంతరం కత్తెర గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ అభ్యర్థి కట్లా ఉమాను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదెండ్లలో కెసిఆర్ ప్రభుత్వంలో ప్రతి పల్లెలో సంక్షేమ కార్యక్రమాలు, సమగ్ర అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో గ్రామాలో ఎలాంటి అభివృద్ధి చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. ఇప్పుడు స్థానికల్లో ఓట్లు అడిగే అర్హత కాంగ్రెసోలకు లేదన్నారు. గ్రామాల అభివృద్ధి కేవలం బీఆర్ఎస్ తోనే సాధ్యమని రాబోయే రోజుల్లో మళ్లీ కేసిఆర్ సీఎం అవుతారని ధీమ వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తూ ప్రజలందరు కట్ల ఉమా నూ ఆదరించి కత్తెర గుర్తుకు విలువైన ఓటు ను వేసి సర్పంచ్ గా గెలిపించాలని కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ను సర్పంచ్ అభ్యర్థి , నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామకృష్ణ ధని, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని పుల్లూరు..

**- ప్రజాప్రతినిధులు ఉన్న వెనుకబాటే..**

**- కాంగ్రెస్ పార్టీ గ్రామ ఇన్చార్జి బెక్కం శ్రీకాంత్.**



**సూర్య ఉండవల్లి న్యూస్ :** గ్రామంలో బలమైన నాయకులు ఉన్న నేటికీ అభివృద్ధికి నోచుకోలేదని కాంగ్రెస్ పార్టీ గ్రామ ఇన్చార్జి బిక్కం శ్రీకాంత్ అన్నారు. వివరాల్లోకి వెళితే... ఉండవెల్లి మండల పరిధిలోని పుల్లూరు గ్రామం నేటికీ అభివృద్ధి నోచుకోలేదని వారి విమర్శించారు. 20 సంవత్సరాల నుంచి వెనుకబాటు తప్ప అభివృద్ధి లేదని. ఆర్డీఎస్ నీళ్లు లేక రైతన్న ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. ఈనెల 17న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో సువర్ణమ్మను ఆశీర్వదించాలని వారు కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ నిలబెట్టిన అభ్యర్థి గెలిపిస్తే గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. రోడ్లు డ్రైనేజీలు మురుగు కాలువలు లేక గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొర తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. మీ అమూల్యమైన ఓటు పు టు బాల్ గుర్తుకు వేసి వేయించి గెలిపించాలని కోరారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా పనిచేస్తారు...

**- సర్పంచ్ పోటీ అభ్యర్థి హరికృష్ణ..**



**సూర్య ఉండవెల్లి న్యూస్ :** అల్లంపూర్ నియోజకవర్గం లోని క్యాతురు గ్రామంలోని ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా పూర్తిస్థాయిలో పనిచేస్తానని సర్పంచ్ పోటీ అభ్యర్థి హరి కృష్ణ అన్నారు.. నెల 17న జరిగే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకే వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. క్యాతురు గ్రామంలోని లిఫ్ట్ ఇరిగేషన్ సమస్య లేకుండా పూర్తిస్థాయిలో సాగునీలు అందించేందు కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని పెద్దల సహకారంతో నీ ముందుకు వచ్చినట్లు వారు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం అన్ని విధాలుగా కృషి చేస్తానని. ఆశీర్వదించండి అని కోరారు. రోడ్లు డ్రైనేజీలు మురికి కాలువలు పెన్షన్లు ఇండ్లు తదితర వంటి పనులు చేస్తానని. ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి ఎమ్మెల్యే విజయుడు ఆశీస్సులతో అభివృద్ధి చేస్తానని కోరారు. ఓటర్లను బతిమాలుకుంటూ మీ అమూల్యమైన ఓటును వేసి దీవించాలని ప్రార్థించారు.

# గ్రామ సమాగ్రాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా

**- అంబటి పల్లి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి విజయలక్ష్మి అచ్యుతా రెడ్డి**



**లింగాల, సూర్య న్యూస్ :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో తనను సర్పంచ్ గెలిపిస్తే గ్రామ ప్రజలకు మంచి పాలన అందించి ఆదర్శ గ్రామాంగా తీర్చి దిద్దుతానని అంబటి పల్లి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి విజయలక్ష్మి అచ్యుతా రెడ్డి అన్నారు. ఆదివారం గ్రామంలో కాంగ్రెస్ ప్రతిపాదించిన వార్డు సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారన్ని చేస్తూ గెలిస్తే అమలు చేయబోయే పనుల గూర్చి వివరించారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ సహకారంతో గ్రామానికి అధిక నిధులు తీసుకొని వచ్చి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలోని ప్రతి వార్డులో సిసిరోడ్లు,మురుగు నీరు రోడ్ల మీద పరకుండా డ్రైనేజీల నిర్మాణంతో పాటు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తానని అన్నారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాభివృద్ధికి ఎల్లవేళల పాటుపడుతానని అన్నారు. పేదలకు అండగా నిలిచే కాంగ్రెస్తోనే అన్నీ విధాలుగా అభివృద్ధి సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రాతిపధించిన తనతో పాటు వార్డు సభ్యులను గెలిపించాలని కోరారు.

# స్థానిక ఎన్నికల్లో గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

## ఊట్కూర్ ఎన్నికల వేడి: బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థుల తరపున హెూరాహెూరీ ప్రచారం

### కేంద్ర నిధుల హామీతో డీకే అరుణ ప్రచారంబీ

### సుజాత గెలుపుతో పూర్వ వైభవం: కాంగ్రెస్ నేతలు

**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం ఆదివారం మరింత వేడెక్కింది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం హెూరాహెూరీగా ప్రచారం నిర్వహించాయి.

బీజేపీ తరపున ఎంపీ డీకే అరుణ ప్రచారం: పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. బీజేపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మొగతిమ్మకోళ్ల రేణుక భరత్‌ను ('ఫుట్‌బాల్' గుర్తు) గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. రేణుక భరత్ విజయం ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలు, నిధులను నేరుగా ఊట్కూర్ కు తీసుకువస్తామని, గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని డీకే అరుణ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను విమర్శించారు.

కాంగ్రెస్ అభ్యర్థికి ఇంటింటి ప్రచారం: మరోవైపు, కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సర్పంచ్‌గా పోటీ చేస్తున్న దంతన్‌పల్లి సుజాత విఘ్నేశ్వర్‌రెడ్డికి ('బ్యాట్' గుర్తు) మద్దతుగా కాంగ్రెస్ నాయకులు మటన్ మార్కెట్ సమీపంలో ఆదివారం ఉదయం ప్రచారం నిర్వహించారు. సుజాతను గెలిపిస్తే రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గ్రామానికి పూర్వ వైభవం తీసుకొచ్చి, మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. అనంతరం కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు సుజాత తరపున ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ రెండు ప్రధాన పార్టీల ప్రచారాలతో ఊట్కూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల వాతావరణం మరింత రసవత్తరంగా మారింది.

## నవీన్ మృతి పై సమగ్ర విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలి

### - ఉమ్మడి జిల్లా దళిత ప్రజాసంఘాల నాయకుల డిమాండ్



**పాలమూరు సూర్య న్యూస్:** దేవరకద్ర బాలుర మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల (1)లో ఇంటర్మీడియట్ చదువుతున్న నవీన్ మృతిపై సమగ్ర విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని ఉమ్మడి జిల్లా దళిత ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవనం ప్రాంగణంలో ఆది నవీన్ సంస్మరణ సభ నిర్వహించి బాలుడి చిత్రపటానికి పూలమాలలు వేసి కన్నీటి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మాణిక్యం రాజు , ఆయా సంఘాల నాయకులు బోయపల్లి నర్సింలు,రాయి కంటి రాందాస్,సిరసనల బాలరాజ్,బ్యాగరీ వెంకటస్వామి,కాలే నరేందర్, సింగిరెడ్డి పరమేశ్వర్, పాతూరు రమేష్ మాట్లాడారు. రెసిడెన్షియల్ కళాశాలలో చదువుతున్న నవీన్ గత నెల 9వ తేదీన మిత్రులు ఎండి గౌస్, మాలిక్, టి చందు, పురుషోత్తములతో కలిసి బయటకు వెళ్లి నవీన్ ఒక్కడే తిరిగి రాకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని, చేతికి వచ్చిన కుమారుడు చనిపోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆది నవీన్ కుమార్ మృతిపై హైలేవల్ విచారణ చేయాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని లేదంటే దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో కొండన్న, భాస్కర్,రాజ వర్ధన్ రవికుమార్,అంజయ్య పాల్గొన్నారు.

## రెండో విడత పేట జిల్లా పంచాయితీ ఎన్నికల్లో72.34 శాతం పోలింగ్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా లో ఆదివారం రెండో విడత పంచాయితీ ఎన్నికలు జరిగాయి.రెండో విడత పంచాయితీ ఎన్నికల్లో జిల్లాలోని ధన్వాడ, మరికల్, దామరిగిద్ద, నారాయణపేట నాలుగు మండలాల్లో పంచాయితీ ఎన్నికలు జరిగాయి.నాలుగు మండ లాల్లో మొత్తం లక్షా50వేల 318 మంది ఓటర్లు ఉండగా అందులో లక్షా 8వేల743 మంది ఓటు హక్కు విని యోగించుకావడంతో 72.34 శాతం పోలింగ్ నమోదు అయింది.కాగా మండలాల వారీగా పరిశీలిస్తే దామరిగిద్ద మండలంలో 39,812 ఓట్లకు 32,331 ఓట్లు పోల్ అయి 81.21 శాతం,దనవాడ మండలంలో 30,019 ఓట్లకు 21,026 ఓట్లు పోల్ అయి 70.04 శాతం పోలింగ్ నమోదు అయింది.అలాగే మారికల్ మండలంలో 33,444 ఓట్లకు 25,924 ఓట్లు పోల్ అయి 77.52 శాతం,నారాయణపేట మండలం లో 47,043 ఓట్లకు 29,462 ఓట్లు పోల్ అయి 62.63 శాతం పోలింగ్ నమోదు అయింది.మొత్తానికి ఉదయం చలి తీవ్రత కారణంగా మందకొడిగా సాగిన పోలింగ్ చలి తీవ్రత తగ్గగానే పోలింగ్ పుంజుకుని పోలింగ్ ముగిసే వరకు 72.34 శాతం పోలింగ్ నమోదు అయింది.గ్రామాల్లో పటిష్ట బందోబస్తు మధ్య పోలింగ్ జరిగింది. వృద్ధు లు,వికలాంగులు ట్రైస్కిల్ పై వచ్చి ఓటు హక్కు వినియో గించుకోవడం విశేషం.

### - మూడో విడత ప్రచారంలోవనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**పెబ్బేరు సూర్య న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం శ్రీరంగాపురం మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఎంతైనా ఉందని అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు మీ గ్రామ సర్పంచ్ గా గెలిస్తే గ్రామీణ ప్రాంతాలు పట్టణ ప్రాంతాలతో అభివృద్ధి చెందుతాయని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.3 విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి నియోజకవర్గం లోని శ్రీరంగాపురం, పెబ్బేరు మండలాలో, ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఎమ్మెల్యే ప్రచారానికి గ్రామాలలో అపూర్వస్పందన లభించింది.రాబోయే రోజుల్లో గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రత్యేక నిధుల ద్వారా గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో గ్రామాలలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు, మహిళలకు వడ్డీ లేని రుణాలతో పాటు రైతు భరోసా రైతు రుణమాఫీ వంటి పథకాలను ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు.గ్రామాలు కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి చెందుతాయని రాబోయే మరో మూడు సంవత్సరాలతోపాటు వచ్చే పది సంవత్సరాల కాలం పాటు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని ప్రజలు తమ విలువైన ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గుర్తులపై వేసి గెలిపించాలని అన్నారు.కొంతమంది మోసపూరితంగా ఓటు వేయించుకొని గ్రామాలను అభివృద్ధి చేయకుండా నిర్వీర్యం చేసే ప్రమాదం ఉందని అందుకోసం ప్రజలు ఆలోచించి అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి సర్పంచ్ లుగా గెలిపించాలని ఆయన సూచించారు.గ్రామ సర్పంచ్లతోపాటు వార్డు నెంబర్లను కూడా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నాయకులకు మీ అమూల్యమైన ఓటు వేయవలసిన అవసరం ఉందని అన్నారు.గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలనీ అందులో ఎలాంటి అనుమానం లేదని అన్నారు. మీ ఓటును వృధాగా ఇతర పార్టీలకు వేస్తే ప్రయోజనం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,సింగిల్ విండో అధ్యక్షులు కోదండరామిరెడ్డి, పెప్పేరు పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు, నాయకులు శ్రీహరి రాజు,రంజిత్,దయాకర్ రెడ్డి,సత్యం,షకీల్,సురేందర్ గౌడ్,వెంకటేష్ సాగర్, రాములు యాదవ్, పెబ్బేరు శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల పట్ల పాలకుల నిర్లక్ష్యం తగదు

### - తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి





**పాలమూరు సూర్య న్యూస్:** పెన్షన్ల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బీఈడీ కళాశాల ప్రాంగణంలోని గాంధీ మెమోరియల్ మీటింగ్ హాల్లో జరిగిన ఆ సంఘం జిల్లా ద్వితీయ మహాసభలో ఆయనతోపాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్ల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రావలసినపకాయలు ఇవ్వడం లేదని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం అత్యంత విచారకరం అన్నారు. ఈ హెచ్ ఎస్ పి ఆర్ సి ల ఓసే లేదని ఆందోళన వ్యక్తం చేశారు. 2024 ఏడాది నుండి రిటైర్డ్ అయినటువంటి పెన్షన్లకు నేటి వరకు గ్రాటివిటీ కమ్యూనికేషన్ జిపిఎఫ్ ఏరియాస్ రానందున పెన్షనర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పెన్షనలను రెండు భాగాలుగా నిర్వహించడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. వ్యాలిడేషన్ యాక్టివ్ 2025 ఆమోదించి ఒకటి ఒకటి 2026 నుండి కొత్త చట్టం తీసుకు వస్తుందని దీనివల్ల డిఎపిఆర్సి ప్రయోజనాలు పొందే అర్హత ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. పెన్షన్ల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై తమ సంఘం ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు చేపట్టిన పాలకులకు కనికరం లేకుండా పోయిందన్నారు. ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని, పెన్షన్లలో హక్కులు సాధన కోసం మరింత ఉద్యమించాల్సిన అవసరం ఉందని కోరారు. ఈనెల 29, 30 తేదీల్లో సంఘం రాష్ట్ర మహాసభలు హైదరాబాదులో జరగనున్నాయని పెన్షనర్లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నూతన కమిటీ ఎన్నిక: మహాసభ అనంతరం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా సీ.కృష్ణయ్య అధ్యక్ష కార్యదర్శులుగా కే. రామదాసు, ఎన్.కిష్టయ్య, కోశాధికారిగా మృత్యుంజయరాజు, ఉపాధ్యక్షులుగా ప్రసన్నకుమార్,ముజీబుర్ రెహమాన్, కిష్టారెడ్డి, జి రాములు, వీరమ్మ, కృష్ణ గోపాల్, కార్యదర్శులుగా రామకృష్ణ,మహమ్మద్ గౌస్, వీ.కురుమూర్తి, బి నరసింహ, టి లక్ష్మణ్,జగదీశ్వర చారి, శ్రీనివాసులు,ఆడిట్ కన్వీనర్ గా నగేష్ తోపాటు మరో ఏడుగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా...

### - సర్పంచ్ అభ్యర్థి లక్ష్మణ్ నాయక్ ...



**బాలానగర్ సూర్య :** పలుగుమిది తండాలో ఎన్నికల ప్రచారం వాడివేడీగా కొనసాగుతుంది. ఆదివారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి లక్ష్మణ్ నాయక్, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, గ్రామాల్లో ఓటు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకే ఉందని అన్నారు. కావున ఓటర్లందరూ ఫుట్ బాల్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే పలుగుమీది తండా గ్రామ పంచాయతీలో సిసి రోడ్ల ఏర్పాటు అండర్ డ్రైనేజీ వీధిదీపాల ఏర్పాటు మరియు గ్రామానికి అవసరమైన ఇతర మౌలిక సదుపాయాలను కల్పించి అభివృద్ధి చేస్తానని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా మన ప్రభుత్వం చేసిన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రచార అస్త్రాలుగా ఉపయోగించుకొని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరిస్తామని ప్రజలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై నమ్మకం కలిగిందన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు, మహిళలకు ఉచిత బస్సు, 500లకే గ్యాస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రెండు లక్షల రుణ మాఫీ, వరికి రూ.500 బోనస్, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి పథకాలు చెప్పి ప్రజలను ఓట్లు అడుగుతామని లక్ష్మణ్ నాయక్ తెలిపారు.

## అమరవాయి సర్పంచ్ గా తూము కృష్ణారెడ్డి ఘన విజయం



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని తూము కృష్ణారెడ్డి గ్రామ సర్పంచ్ గా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బలపరిచిన అభ్యర్థి తూము కృష్ణారెడ్డి ఘన స్వాగతం సాధించారు. ఆదివారం విడుదలైన రెండవ ఫలితాల్లో ప్రత్యర్థి కృష్ణారెడ్డి పై 930 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. వారికి మద్దతు తెలిపిన గ్రామస్తులు, మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గా నన్ను గెలిపించినందుకు మీకు రుణపడి ఉంటానని, గ్రామంలో ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి పరిష్కరిస్తారని ఆయన తెలిపారు.

## మేజర్ పంచాయతీ సర్పంచ్ గా చిట్టెమ్మ గోపాల్



**మల్దకల్ సూర్య న్యూస్:** మల్దకల్ మండలం కేంద్రంలో మేజర్ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరిత తిరుపతయ్య బలపరిచిన చిట్టెమ్మ గోపాల్ విజయం సాధించారు. ప్రత్యర్థి ఎలుక వెంకటన్న పై 2248 ఓట్ల మెజారిటీతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని వారు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవడంతో గ్రామస్థులు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో నిత్యం ప్రజలతో కలిసి పని చేస్తామని వారు హామీ ఇచ్చారు.

## అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా ఆదరించండి లింగాల సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి కంప అనురాధ వెంకటగిరి



**లింగాల, సూర్య న్యూస్:** తనను ఆదరించి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో తీర్చిదిద్ది అభివృద్ధి పరచి ఆదర్శ గ్రామంగా చేస్తానని లింగాల సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి కంప అనురాధ వెంకటగిరి అన్నారు. ఆదివారం ఇంటింటికి వెళ్లి తనకు గెలిపిస్తే గ్రామంలో చేయబోయే పనులను వివరిస్తూ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. గ్రామంలో సిసి రోడ్లు,వీధి దీపాలు, డ్రైనేజీల నిర్మాణంతో పాటు తాగు నీటి సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేకంగా దృష్టిస్తారిస్తానని అన్నారు. సర్పంచ్ గా ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.తన భర్త వెంకటగిరి గత కొన్నేళ్ల నుండి ప్రజా సేవకు కట్టుపడి పనిచేస్తూన్నాడని ప్రస్తుతం సింగిల్ విండో ఉపాధ్యక్షులుగా రైతులకు అండగా నిలిచి వారికీ లబ్ది చేకూరె విధంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. రాజకీయ నేపథ్యంలో ఉన్న కుటుంబం నుంచి వచ్చానని గ్రామంలో నెలకొన్న సమస్యలపై సంపూర్ణ అవగాహనా ఉందని అందరి సహకారంతో సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ప్రజలకు సర్పంచ్ గా బాధ్యతాయుతంగా పనిచేస్థానని అన్నారు.ప్రజలు అనునిత్యం అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. సర్పంచ్ గా తన కత్తెర గుర్తు కు ఓటు వేసి గెలిపించాని కోరారు.

## మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి ఆశీర్వదించండి...

### సర్పంచ్ అభ్యర్థి ఉడిత్యా రమేష్ నాయక్ ...



**బాలానగర్ సూర్య :** మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తు పై వేసి నన్ను ఆశీర్వదించండి పలుగు మీది తండా పలుగుమీది గ్రామా పంచాయితీని అభివృద్ధి వైపు నడిపిస్తానని సర్పంచ్ అభ్యర్థి ఉడీత్య రమేష్ నాయక్ కోరారు , ఆదివారం బాలానగర్ మండలంలోని పలుగుమీది తండాలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు , ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ నాకు ఒక అవకాశం ఇచ్చి ఉంగరం గుర్తుపై ఓటు వేసి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ పెద్దల సహకారంతో పలుగుమీది గ్రామపంచాయతీలో సిసి రోడ్ల ఏర్పాటు వీధి దీపాల ఏర్పాటు, అండర్ డ్రైనేజీ, దేవాలయాల అభివృద్ధి, అంగన్వాడి, పాఠశాలల బలోపేతం తో పాటు గ్రామంలో ఇతర మౌలిక వసతులు కల్పించి మరింత అభివృద్ధికి కృషి చేస్తానని కావున ఓటర్ దేవుళ్లు ఉంగరం గుర్తుపై ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

## సుజాత విఘ్నేశ్వర్‌రెడ్డిని గెలిపించాలి: కాంగ్రెస్ నాయకులు



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా, కాంగ్రెస్ పార్టీ మద్దతు సర్పంచ్ అభ్యర్థి దంతన్‌పల్లి సుజాత విఘ్నేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులను కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని మటన్ మార్కెట్ సమీపంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొని, బ్యాట్ గుర్తుకు ఓటు వేసి సుజాత విఘ్నేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్రామంలోని పలు ప్రాంతాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలహాల నేపథ్యంలో వివాహిత అదృశ్యం



**రేవల్లి సూర్య న్యూస్ :** సర్పంచ్ ఎన్నికల కొరకు గ్రామానికి వచ్చి రజియా బేగమ్ 32 సం, వివాహిత అదృశ్యం అయినా సంఘటన రేవల్లి మండల కేంద్రంలో జరిగింది.రేవల్లి ఏ ఎస్ ఐ వెంకటేశ్వర్లు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.రేవల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ యాకూబ్ అనే వ్యక్తి కి భార్య రజియా బేగమ్, ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. ఇతని కుటుంబం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఆటో నడుపుతూ జీవిస్తున్నారు. గురువారం రోజు గ్రామంలో సర్పంచ్ ఎలెక్షన్ లు ఉండటంతో గత మంగళవారం నాడు భార్య పిల్లలతో కలిసి రేవల్లి కి వచ్చారు, మరుసటి రోజు బుధవారం నాడు యాకూబ్ అతని భార్య రాజియా బేగం తో కొన్ని కారణాలతో గొడవ పడటం జరగింది. దానితో ఆమె మనస్తపం చెంది కోపం తో అలిగి ఇంట్లో నుండి బయటకు వెళ్లిపోయింది.కోపం తగ్గిన తరవాత ఇంటికి వస్తుందని యాకుబ్ అనుకున్నారు. కానీ అధికారం వరకు రజియా తిరిగి రాకపోవడంతో యాకుబ్ తమకు తెలిసిన వారి వద్దా, బంధువుల ఇండ్ల దగ్గర వెతికిన కుడా ఆమె ఆచూకీ లభించలేదు .ఆదివారం రేవల్లి పోలీస్ స్టేషన్ లో మహమ్మద్ యాకూబ్ భార్య కనిపించడం లేదని పిర్యాదు చేశారు. ఆయన పిర్యాదు మేరకు ఏ ఎస్ ఐ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జీడిగుట్ట తండా అభివృద్ధికి కృషి చేస్తా... సర్పంచ్ అభ్యర్థి పాత్లవత్ మారు హతిరామ్ నాయక్ ...



**బాలానగర్ సూర్య :** జీడిగుట్ట తండా అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తానని కావున ఓటర్లందరూ కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి మారు హతిరాం నాయక్ కోరారు ఆదివారం బాలానగర్ మండలంలోని జీడిగుట్ట తండా పంచాంగుల గడ్డ తండా కుషాయిగూడ తండాలలో ప్రజలతో ర్యాలీగా తరలివచ్చి ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మారు హతిరామ్ నాయక్ మాట్లాడుతూ నాకు ఒక అవకాశం ఇచ్చి కత్తెర గుర్తుపై ఓటు వేసి సర్పంచ్ గా గెలిపిస్తే జీడిగుట్ట తండా లో సిసి రోడ్ల ఏర్పాటు వీధి దీపాల ఏర్పాటు, అండర్ డ్రైనేజీ, దేవాలయాల అభివృద్ధి, అంగన్వాడి, పాఠశాలల బలోపేతం తో పాటు తండాలో ఇతర మౌలిక వసతులు కల్పించి మరింత అభివృద్ధికి కృషి చేస్తానని కావున ఓటర్ దేవుళ్లు కత్తెర గుర్తుపై ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి మారు హతిరాం నాయక్ ఓటర్లను కోరారు.

## దమగ్నాపూర్ లో ఎమ్మెల్యేకు షాక్

**చిన్నచింతకుంట సూర్య న్యూస్ :** మండలంలోని దమగ్నాపూర్ గ్రామంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కి గ్రామ ఓటర్స్ ఓటర్లు షాక్ ఇచ్చారు ఎమ్మెల్యే జిఎంఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున బలపరిచిన అభ్యర్థి భారతి బాలకృష్ణ రెడ్డి పై బి ఆర్ ఎస్ అభ్యర్థి ఈ పావని కృష్ణయ్య కు ఆదివారం జరిగిన ఎన్నికల ఫలితాలలో 110 ఓట్లు మెజార్టీ తో గెలిచినట్లు అధికారులు ప్రకటించారు గ్రామంలో 10వ వార్డులకు గాను టిఆర్ఎస్ ఆరు స్థానాలు గెలుచుకున్నది నాలుగు స్థానాలు మాత్రమే కాంగ్రెస్ అభ్యర్థులు గెలుచుకున్నారు రెండో విడత ఎన్నికలలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సొంత గ్రామంలో ఓటర్లు షాక్ ఇవ్వడం తో చర్చనీయాంశము అయ్యింది

## ఊట్కూర్ లో బీజేపీ శ్రేణుల ఇంటింటి ప్రచారం సర్పంచ్ అభ్యర్థి మొగతిమ్మకోళ్ల రేణుక భరత్‌ను గెలిపించాలని మొగతిమ్మకోళ్ల భాస్కర్ విజ్ఞప్తి



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఫుట్‌బాల్ గుర్తుతో పోటీ చేస్తున్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మొగతిమ్మకోళ్ల రేణుక భరత్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీజేపీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగతిమ్మకోళ్ల భాస్కర్ ప్రజలను కోరారు. ?ఆదివారం నాడు ఆయన ఊట్కూరులోని భరత్ నగర్, బీర లింగేశ్వర నగర్, పాత పేట, శ్రీరామ్ నగర్ తో పాటు పలు ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ, సర్పంచ్ అభ్యర్థి రేణుక భరత్‌తో పాటు, బీజేపీ మద్దతుతో వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులను కూడా ప్రజలు గెలిపించాలని కోరారు. సర్పంచ్, వార్డు సభ్యులు కలిసికట్టుగా పనిచేస్తే గ్రామ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆయన తెలిపారు. రేణుక భరత్‌ను సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తామని భాస్కర్ హామీ ఇచ్చారు. ముఖ్యంగా తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ?అదేవిధంగా, ఎంపీ డీకే అరుణ సహకారంతో కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయికి తీసుకువచ్చి, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించే సర్పంచ్‌గా రేణుక భరత్‌తో పాటు వార్డు సభ్యులు కలిసి పనిచేస్తారని పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఊట్కూర్ సర్పంచ్ అభ్యర్థి షబానా బేగం గెలుపుకు కృషి చేయాలి: అబ్దుల్ మునీర్ పిలుపు



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ గ్రామపంచాయతీ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి షబానా బేగం అబ్దుల్ మునీర్ ను గెలిపించాలని ఆమె భర్త, స్థానిక నాయకులు అబ్దుల్ మునీర్ గ్రామ ప్రజలను కోరారు. షబానా బేగంకు కేటాయించిన రిమోట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ?ఈ సందర్భంగా ఆదివారం రోజున ఊట్కూర్లోని మెయిన్ బజార్‌లో అబ్దుల్ మునీర్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పెద్ద సంఖ్యలో యువకులు, మద్దతుదారులు పాల్గొని రిమోట్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ?అబ్దుల్ మునీర్ మాట్లాడుతూ, తమ అభ్యర్థి షబానా బేగం గెలిస్తే గ్రామంలో పారదర్శక పాలన అందించి, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మద్దతుదారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**నవాబుపేట్ సూర్య న్యూస్:** మనస్థాపానికి గురై పురుగుల మందు తాగిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన సంద వెంకటేష్(35)అనే వ్యక్తి ఎలాంటి పని చేయకుండా మద్యానికి బానిసగా మారి జులాయిగా గ్రామంలో తిరిగేవాడని,కుటుంబ సభ్యులు ఎన్నిసార్లు చెప్పిన వినకుండా మద్యం సేవించేవాడని.ఈనెల 9వ,తేదీన వెంకటేష్ ని,తండ్రి లక్ష్మయ్య మద్యం తాగి ఊళ్లో ఖాళీగా తిరిగే బదులు ఏదైనా పని చేసుకోమని గట్టిగా మందలించాడు.దీంతో మనస్థాపానికి గురైన వెంకటేష్ ఇంట్లో నుంచి బయటికి వెళ్లి పురుగుల మందు సేవించి ఇంటి దగ్గర వచ్చి పడిపోయాడు.అపస్మారక స్థితిలో ఉన్న వెంకటేష్ నీ కుటుంబ సభ్యులు గమనించి వెంటనే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కాగా వెంకటేష్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మరణించడం జరిగింది.తండ్రి లక్ష్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## ఊట్కూర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి సుజాతకు మద్దతుగా ఇంటింటి ప్రచారం





**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మద్దతు అభ్యర్థి దంతన్‌పల్లి సుజాత విఘ్నేశ్వర్‌రెడ్డిని సర్పంచ్‌గా గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులను కోరారు. మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో గ్రామంలో సమగ్ర అభివృద్ధి జరుగుతుందని వారు భరోసా ఇచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో అభ్యర్థితో కలిసి కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ఎన్నికల ప్రచారం చేపట్టారు. గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులను గెలిపిస్తే గ్రామంలోని మౌలిక వసతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని నాయకులు తెలిపారు. మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో ఊట్కూర్‌లో నెలకొన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని, రాజకీయాలకు అతీతంగా పథకాలు అమలు చేస్తామని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా రాజకీయ భేదాలు పక్కనపెట్టి సుజాతను సర్పంచ్‌గా గెలిపించాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు సూర్యప్రకాశ్‌రెడ్డి, మణెమ్మ, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఎల్కోటి నారాయణరెడ్డి, కాంగ్రెస్ మండల యువజన అధ్యక్షులు కోరం మహేష్, పట్టణ అధ్యక్షులు కొక్కు లింగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంటిమారి రాఘవేందర్ నాయుడు, సందాపురం రవికుమార్, మల్లేపల్లి అశోక్, డాక్టర్ రాఘవేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## మీ సేవకురాలిగా పని చేస్తా...!

### మోతీఘణపూర్ గ్రామ పంచాయతీని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతా... సర్పంచ్ అభ్యర్థి చింద్యాల మౌనిక...



**బాలానగర్ సూర్య :** మీ ప్రేమ అభిమానాలతో ఆదరించి కత్తెర గుర్తుపై ఓటేసి సర్పంచ్‌గా గెలిపిస్తే మీ సేవకూరాలిగా పనీ చేస్తానని మోతిఘనపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి చెంద్యాల మౌనిక వెంకటేష్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మోతిఘనపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మౌనిక మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ఆదర్శంగా నిలుపుతానని ప్రతి ఒక్కరూ కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఒకసారి సర్పంచ్‌గా అవకాశం ఇస్తే ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని అభివృద్ధి చేసి చూపుతానని తెలిపారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం వీది దీపాల ఏర్పాటు అండర్ డ్రైనేజీ, రోడ్ల ఏర్పాటు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, త్రాగునిటీ కోసం గ్రామంలో ఫిల్టర్ వాటర్ ఏర్పాటు, ఆడపిల్ల భరోసా, పరిశ్రమలో యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి, దేవాలయాల అభివృద్ధి, క్రీడాకారులకు ప్రోత్సహించుట, వృద్దులకు పెన్షన్, యువతకు రాజకీయంగా ఎదిగేందుకు ప్రోత్సహించుట, చనిపోయిన వారికీ ఆర్థిక సహాయం అందజేస్తాం, పాఠశాల, అంగన్వాడీల బలోపేతంతో పాటు గ్రామంలో ఇతర మౌలిక వసతులను కల్పించి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని కావున ఓటర్లందరూ మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మౌనిక వెంకటేష్ ఓటర్లను కోరారు.

## చిన్న దాన్వాడ సర్పంచ్ గా రఘునందన్ రెడ్డి గెలుపు



**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలు మండలం చిన్నధాన్వాడ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థి రెడ్డి గారి రఘునందన్ రెడ్డి169ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు ఈ గెలువు గ్రామ ప్రజల గెలుపు నాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని తన సంతోషాన్ని వ్యక్తం చేసారు.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి .. మీ సేవకుడిగా పని చేస్తా...!

**- చింతకుంట తండా గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామంగా మారుస్తా...!**
**- సర్పంచ్ అభ్యర్థి జరుపుల దశరథ్ నాయక్...**



**బాలానగర్ సూర్య :** నన్ను ఆదరించి ఒకసారి అవకాశం ఇచ్చి ఫుట్ బాల్ గుర్తుకు ఓటేసి సర్పంచ్ గా గెలిపిస్తే మీ సేవకుడిగా పనీ చేస్తానని చింతకుంట తండా గ్రామ సర్పంచ్ అభ్యర్థి జరుపుల దశరథ్ నాయక్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ప్రజలతో భారీగా ర్యాలీ తీసి చింతకుంట తండా, ఎర్రకుంట తండాలలో ఇంటికి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి సహకారంతో చింతకుంట తండా గ్రామపంచాయతీ పెద్దల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ఆదర్శ గ్రామంగా మారుస్తానని ప్రతి ఒక్కరూ ఫుట్ బాల్ గుర్తుపె ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు సర్పంచ్‌గా అవకాశం ఇస్తే ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని అభివృద్ధి చేసి చూపుతానని ఆయన తెలిపారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం వీది దీపాల ఏర్పాటు అండర్ డ్రైనేజీ రోడ్ల ఏర్పాటు దేవాలయాల అభివృద్ధి , మహిళా భవనం, వృద్ధులకు పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, ఎర్రకుంట తండా నుండి చింతకుంట తండ వరకు బీటి రోడ్డు ఏర్పాటు చేయిస్తానని, పాఠశాల, అంగన్వాడీల బలోపేతంతో పాటు గ్రామంలో ఇతర మౌలిక వసతులను కల్పించి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని కావున ఓటర్లందరూ మీ అమూల్యమైన ఓటు ఫుట్ బాల్ గుర్తుపై వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని దశరథ్ నాయక్ ఓటర్లను కోరారు. కార్యక్రమంలో భాస్కర్ నాయక్, రాజు నాయక్, అమర్ సింగ్ నాయక్, నరేందర్ నాయక్, కిషన్ నాయక్, శ్రీను నాయక్, హేమ్లా నాయక్, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, అభిమానులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సహకారంతో లింగాల సమాగ్రాభివృద్ధికి కృషి చేస్తా

**- లింగాల సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య**



**లింగాల, సూర్య న్యూస్:** ఆశీర్వదించి గెలిపిస్తే ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ సహకారంతో లింగాల సమగ్రాభివృద్ధి కృషి చేస్తానని లింగాల మేజర్ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య(బుడ్డయ్య) అన్నారు. ఆదివారం ఇంటింటికీ వెళ్లి రింగు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల నుంచి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి ఇంటికి అందాయని, నిరుపేదలకు లబ్ధి చేకూర్చే విధంగా ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నదని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, 2 వందల యూనిట్ల ఉచిత కరెంట్, రెండు లక్షల లోపు రుణమాఫీ, పలు సంక్షేమ పథకాల గూర్చి ప్రజలకు వివరించారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో గ్రామాన్ని మోడల్ విలేజ్ తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆయన అంటున్నారు.గ్రంథాలయంను ఆధునికరించి విద్యార్థులకు, యువకులకు ఉపయోగపడే పుస్తకాలను అందుబాటులో ఉంచుతామని అన్నారు. పేదల ఉన్నత విద్యకు తోడ్పాటు అందిస్తానని అన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలు, రేషన్కార్డులు, పెన్షన్లు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. అభివృద్ధికి పట్టం కట్టాలని, పనిచేసే కాంగ్రెస్ ప్రజా పాలనలోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యమని అన్నారు.అన్ని రంగాలలో గ్రామం అభివృద్ధి చెందాలంటే తనకు గ్రామ సర్పంచ్ గా అవకాశం కల్పించాలని అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతాయుతంగా అంకితభావంతో ప్రజాసేవకు కట్టుబడి శాయశక్తులకు పని చేస్తానని సర్పంచ్ గా రింగ్ గుర్తు కు అదేవిధంగా కాంగ్రెస్ బలపరిచిన తన ప్యానల్ 14 వార్డు సభ్యులను గెలిపించి అభివృద్ధిలో గ్రామాన్ని ముందంజ తీసుకోవడానికి తమకు అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు.

## కత్తెపల్లి సర్పంచ్ గా శ్రీనివాస్ రెడ్డి గెలుపు

**ఆత్మకూరు/ మేజర్ న్యూస్ :** ఆత్మకూరు మండలం కత్తెపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో దోమ శ్రీనివాస్ రెడ్డి సమీప ప్రత్యర్థి పై 402 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు అభినందనలు తెలిపారు. గ్రామంలో బీసీ కాలనీలో ఉన్న డ్రైనేజీ సిసి రోడ్లను పూర్తి చేస్తానని, విద్యాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు తెలిపారు.



## రంగాపురం గ్రామం అభివృద్ధి కావాలంటే బ్యాట్ గుర్తుకు ఓటెయ్యండి

### కాంగ్రెస్ బలపరిచిన రంగాపురం సర్పంచ్ అభ్యర్థి సుధారాణి



**పెబ్బేరు సూర్య న్యూస్ :** బ్యాట్ గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచ్ గా గెలిపిస్తే రంగాపురం గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపుతానని కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సుధారాణి ఓటర్లను అభ్యర్థించారు.ఆదివారం గ్రామంలో వార్డు అభ్యర్థులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.తాను గ్రామ సర్పంచ్ గా గెలిస్తే ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. గ్రామంలోని ప్రధాన సమస్యలపై గ్రామ పెద్దల సలహాలు, సూచనలు పాటిస్తూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీతో పాటు ప్రతీ వార్డులో హైమాస్ట్ లైట్లు, నీటి సరఫరాలో ఇబ్బంది తలెత్తకుండా చూస్తానన్నారు.నిత్యం గ్రామంలో ప్రజల మధ్య తిరుగుతూ సాధ్యమైనంత వరకు తన వంతుగా రంగాపురం గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757